# ఇన్‌లాండ్ కవర్ కథలు

## పా(జా)కెట్‌మనీ

ఆ తండ్రికి, ఆ తల్లికి వాడొక్కడే ముద్దు బిడ్డ, లేకలేక పుట్టిన బిడ్డకావటంవల్ల, వాడిన అమితంగా గారాబం చేశారు. ఆ తండ్రి పేరు శివయ్య, ఆ తల్లి పేరు భ్రమరాంబ, కొడుకు పేరు నారాయణ.

శివయ్య కల్లు వ్యాపారం చేసి లక్షలు సంపాదించినా పిసినారి కావటంవల్ల, తల్లి చేతిలో ఏనాడు చిల్లిగవ్వ పెట్టి ఎరుగడు. అందుకోసమే భ్రమరాంబ శివయ్య జేబులో నుంచి అప్పుడప్పుడు చిల్లర మల్లర తీస్తుండేది. అప్పుడప్పుడు ఆ పనికి నారాయణను నియమించేది. తల్లి తండ్రి జేబులో నుంచి డబ్బులు తీసి జాకెట్‌లో పెట్టుకంటూ వుండేది.

నారాయణ, ఒకరోజు తల్లిని "అమ్మా, నీ జాకెట్ మనీనుంచి నాకు కొంత పాటెట్ మని యివ్వు" అన్నాడు.

"జాకెట్‌మనీ ఎంటిరా?", నీమొఖం! అంది తల్లి.

"అమ్మా నువ్వు నాన్న చేబులో నుంచి తీసి జాకెట్లో దాచుకుంటు న్నావు చూడు, అది జాకెట్ మనీ, అందులో నుంచినాకు యిచ్చేది పాకెట్ మనీ!" అని నారాయణ తల్లితో అన్నాడు.

భర్త శివయ్యతో, తాను భర్త జేబు లోనుంచి డబ్బు తీసే విషయం తన కొడుకు చెప్పతాడనే భయంతో తరుచు, అంటే తాను శివయ్య జేబులో నుండి డబ్బు తీసినవుడల్లా, కొడుక్కి కొంత డబ్బు యిచ్చేది. ఎవుడయితే తరుచు చేతిలో డబ్బులు ఆడుతున్నాయో, అప్పటినుంచి నారాయణకు చెడు స్నేహాలు ఎక్కువ అయినాయి.

స్నేహితులతో సినిమాలకు, షికార్లకు వెళ్లడం నారాయణ తరుచూ చేస్తుండేవాడు. రానురానూ నారాయణకు డబ్బు అవసరం ఎక్కువయింది. తండ్రని అడిగతే డబ్బు యివ్వడు, తల్లి అయినా తన తండ్రి జేబులో నుంచి తీసిన చిల్లలమల్లర కొంత మాత్రమే యిచ్చేది. నారాయణ తండ్రి జేబులోనుండి డబ్బు తీయటం మొద



లు పెట్టాడు. ఎప్పడయితే నారాయణ దగ్గర డబ్బు ఆడుతుందో అప్పటినుంచి స్నేహితులు చేరటం ప్రారంభించారు. స్నేహితులు ఎక్కువ అవటంతో తన తండ్రి చేబులోనేగాక, ఇంటికి వచ్చిన బంధువు జేబులోనుండి డబ్బు తీయటం ప్రారంభించాడు.

నారాయణకు స్నేహాలు ఎక్కువ అయినాయని, సినిమాలకు తరచూ వేళుతున్నాడని శివయ్యకు కొందరు చప్తారు. వినిపించుకోలేదు, ఒక రోజు నారాయణ తండ్రి జేబులో నుంచి డబ్బు తీయడం చూశాడు.

వుట్టిబుద్దెరిగిన తర్వాత, ఏనాడు తండ్రతో ఒకమాట పడకుండా, దెబ్బ తినకుండా పెరిగిన నారాయణ ఆక్షణంలో తండ్రి కొట్టిన దెబ్బతో తండ్రి జేబులో చెయ్యి పెడితే ఒట్టు.

—దీప్తి అలహార్

## మబ్బులో చంద్రుడు

ప్రకృతి అందించే అందాన్ని తనివి తీరా ఆస్వాదించాలని తోటలో ఒంటరిగా కూర్చున్నాను. రోడ్డు మీద పోయేవారి ధ్యాస మర్చేపోయాను. హఠాత్తుగా ఒక అబ్బాయి కనిపించాడు. అతన్ని ఎప్పుడు చూస్తున్నా ఆ రోజు అతనిలో ఏదో ప్రత్యేకత నన్ను ఆకర్షించింది. అతడు ఎప్పుడు తలొంచుకొని వెళ్ళినా మబ్బులో చంద్రుడు వెళ్ళినట్టు అనిపిస్తుంది. అతనిలో మౌనం తెలియనట్టు కనిపించింది. అతని చూపులు, ప్రవర్తన, అందము అన్ని ఒక్కసారే ఆకర్షించి నట్టు కనిపించింది. భూమి గోళంగా విరిగినట్టు నామనస్సులో అన్ని ఆలోచనలు ఒక్కసారి తిరుగుతున్నట్టు అనిపించింది. మా ఫ్రెండ్ ద్వారా తెలిసింది అతను నన్ను ప్రేమిస్తున్నాడని కాని నేను ఏమి సమాధానం ఇవ్వ లేదు. అతనితో కలిసి నేను స్వయంగా చెప్పాలనుకున్నాను. ఇద్దరం కలవాలని ఎంత ప్రయత్నించినా కుదరలేదు. ఎవరైనా ఇరుగుపోరుగు వారు చూస్తారని ఒక భయం. తండ్రికి, తల్లకి తెలిస్తే ఏమవుతుందోనన్న భయం



ఇంకొకటి. హఠాత్తగా ట్రాన్స్‌ఫర్ అయిపోయింది అని తెలిసింది.

అది అతనికి కూడా ఇష్టం లేదని తెలిసింది. నా కళ్ళల్లో నీటి ప్రవాహం మొదలైంది. అధైర్యము నన్ను చూచి నవ్వినట్టు అనిపించింది. సహనము నిర్జీవముగా మారిపోయింది. ఓర్పు నన్ను వెక్కిరిస్తుంది. హఠాత్తుగా కలవాలని అనిపించింది. చూచేసరికి అతను వె ళ్ళిపోయాడు. రెండు సంవత్సలాలు తరువాత తెలిసింది అతనికి పెండ్లి నిశ్చయమైందని. ఇప్పటికీ జ్ఞాపకం. అలోచనలు చెరిగిపోలేదు.

—గీత

## తప్పకాదు

రెండు రోజుల నుండి తల మునకలయ్యే పనిలో తెగ సతమతమైపోతుంది నాగమణి. వర్షాకాలం వచ్చినా, ఎండాకాలంలా కాస్తున్న ఎండలకి వాతావరణం వేడెక్కిపోయి తెగ చిరాకు తెప్పిస్తున్నది. దానికి తోడు కరెంటు కోత. రెండు రోజులుగా రాని పనిమనిషిని తలుచుకుని ఆ కోపం గిన్నెల మీద చూపిస్తున్నది.

"అమ్మా నా స్కూల్ డ్రస్ కనిపించడం లేదు" అరిచాడు టింకూ.

పని వత్తిడిలో తరువాత ఉతకొచ్చులే అని మరచిపోయిన విషయం జ్ఞాపకం వచ్చి ఆ వెంటనే వాడు పెట్టే గోల గుర్తుకు వచ్చి తెగ భయపడిపోయింది నాగమణి. బాబోయ్ ఇప్పుడెలా వీడిని సమర్థించడం.

"అమ్మా మా మాస్టారు కొడతారే" ఏడుపుకు వాడు రెడీ.

"ముందు ఆ ఏడుపు ఆపు" గట్టిగా కోప్పడుతూ అంది.

దాంతో వాడింకా ఏడుపు తీవ్రం చేసే సరికి గాబరా పడిపోయింది.

"మా బంగారం కదూ! నీకు సాయంత్రం ఐస్‌క్రీం కొనిపెడతాగా, నేను చెప్పినట్లు చెప్ప మీ సారు ఏమీ అనరులే" అంది.

"అబద్ధం చెప్పకూడదు కదమ్మా"

"ఫర్వాలేదులే"

** ** ** **

రెండు రోజుల తరువాత...

"ఒరేయ్ టింకూ, నా పెన్ ఏదిరా నువ్వు తీశావా?"

"లేదు డాడీ, నేను చూడలేదు"అన్నాడు.

ఈ సమాధానానికి అక్కడే వున్న నాగమణి వాడి రెక్క పట్టుకుని, "ఏరా నేను చూసానుగా పొద్దుట నువ్వు పెన్ తీయటం. వేటెడంతలేవు అప్పడే ఎంత చక్కగా అబద్ధాలు చెప్పేస్తున్నావు" అంటూ వీపు మీద రెండంటించింది.

మరో దెబ్బ వేయబోతున్న నాగమణి చేయి పట్టుకుని టింకూ ఏడుస్తూ అన్న మాటలకి కరెంటు షాక్ కొట్టినట్టు అయింది. "నువ్వే అన్నావుగా అబద్ధం చెప్పటం తప్పకాదని"

—శ్రీ

కొత్త రచయితలు మాత్రమే ఇన్లాండ్ కవర్‌మీద కథలు రాసి పంపాలి.